అధ్వానంగా లింక్‌రోడ్డు

- కంకర, కంపచెట్ల మధ్య నుంచే ప్రయాణం
- ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు, రైతులు
- మరమ్మతులు చేపట్టాలని డిమాండ్



కంపచెట్లతో మూసుకుపోయిన పసునూర్-పస్తాల దారి



కంపచెట్ల మధ్య నుంచే పాఠశాలకు నడుచుకుంటూ వెళ్తున్న విద్యార్థులు

నాగారం : మండలంలోని పస్తాల-పసునూర్ మధ్య ఉన్న లింక్‌రోడ్డు పూర్తిగా కంకరతేలి, కంపచెట్లతో మూసుకుపోయి అధ్వానంగా మారింది. దీంతో ఆ దారిగుండా ప్రయాణించాలంటే గ్రామస్తులు, పాఠశాలలకు వెళ్లాలంటే విద్యార్థులు బెంబేలెత్తిపోతున్నారు. 15సంవత్సరాల క్రితం వేసిన మెటల్‌రోడ్డుకు నేటి వరకు మరమ్మతులు చేయకపోవడం గమనార్హం. పస్తాల, సోమ్లాతండా, భూక్యాతండాల నుంచి సుమారు 70మందికి పైగా విద్యార్థులు పసునూర్‌లోని మోడల్‌స్కూల్, జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలకు విద్యనభ్యసించేందుకు రాకపోకలు సాగిస్తుంటారు. ఈ దారి వెంట విద్యార్థులు పాఠశాలలకు రాకపోకలు సాగిస్తున్న క్రమంలో దారికి ఇరువైపులా ఉన్న కంపచెట్లు తగిలి గాయాలపాలవుతున్నారు. అలాగే ఈ దారి వెంట పాములు, విషపురుగులు నిత్యం సంచరిస్తుంటాయని విద్యార్థులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

రైతుల ఇక్కట్లు..

పస్తాల-పసునూర్ మధ్య ఉన్న లింక్‌రోడ్డు పూర్తిగా దెబ్బతిని ఉండటంతో విద్యార్థులే కాకుండా రైతులు సైతం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైతులు తమ వ్యవసాయ పొలాలకు ఈ దారిగుండానే నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. దారిగుండా సైకిళ్లు సైతం వెళ్లాలేని పరిస్థితి నెలకొంది. ఈ దారి పూర్తిగా గుంతమయంగా మారి, కంపచెట్లు అల్లుకొని ఉండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి పసునూర్-పస్తాల మధ్య ఉన్న లింక్‌రోడ్డును బీటీగా మార్చాలని విద్యార్థులు, రైతులు కోరుతున్నారు.

బీటీరోడ్డు నిర్మించాలి



మా గ్రామం నుంచి పసునూర్‌లోని జెడ్పీహెచ్ఎస్, మోడల్‌స్కూల్‌కు విద్యార్థులు ప్రతిరోజు నడకదారిన వెళ్తుంటారు. పస్తాల నుంచి పసునూర్ వెళ్లే దారి పూర్తిగా కంకరతేలి, గుంతలు, కంపచెట్లతో అల్లుకొని ఉండటంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా బీటీరోడ్డుగా మర్చాలి.

– బొజ్జ సైదులు, పస్తాల

మరణం లేని గాయకుడు ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం



భానుపురి (సూర్యాపేట) : బాలసుబ్రహ్మణ్యం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మీలా మహదేవ్

భానుపురి (సూర్యాపేట) : స్మరణమే తప్ప మరణం లేని గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం అని సుధాకర్ పీవీసీ అధినేత మీలా మహదేవ్, మనం వికాస వేదిక అధ్యక్షుడు పెద్దిరెడ్డి గణేష్ అన్నారు. బుధవారం పట్టణంలోని సుధా బ్యాంక్‌లో బాలసుబ్రహ్మణ్యం 4వవర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. 19భాషల్లో 50వేల పాటలు పాడి 3తరాలకు ఆయన తన గాత్రాన్ని అందించారని కొనియాడారు. కార్యక్రమంలో సుధా బ్యాంకు డైరెక్టర్లు కక్కిరేణి చంద్రశేఖర్, బోనగిరి భాస్కర్, పానుగోటి నిర్మల, ఇరిగి కోటేశ్వరి, గెల్లి అంజన్‌ప్రసాద్, గుండా రమేష్, సోమయ్య, కృష్ణ, చారి పాల్గొన్నారు.



సూర్యాపేటటౌన్ : బాలసుబ్రహ్మణ్యం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

సూర్యాపేటటౌన్ : పట్టణంలోని బాలభవన్ కేంద్రంలో సినీ గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం వర్ధంతిని శ్రీజ్ఞాన సరస్వతీ సాంస్కృతిక కళావేదిక ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎస్పీ బాలు ఆలపించిన మధుర గీతాలను స్వరనీరాజనంగా బుర్రి వెంకటేశ్వర్లు, గుండా రమేష్, మచ్చ సరిత, ఉప్పెల్లి విజయ ఆలపించి ఆహుతులను అలరించారు. ఈ సందర్భంగా బాలభవన్ సూపరింటెండెంట్ రాధాకృష్ణ రెడ్డి మాటాడారు. కార్యక్రమంలో విశ్రాంత అధ్యాపకులు హమీద్‌ఖాన్, బాల భవన్ సిబ్బంది దాసరి సత్యం, వీరు నాయుడు, ఉమారాణి, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

'కేజీబీవీ' మళ్లీ జలమయం



కేజీబీవీ భవనం చుట్టూ చేరిన వరదనీరు

అర్వపల్లి : అర్వపల్లి శివారులోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం మళ్లీ జలమయమైంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జలమయం కాగా విద్యాలయానికి వారం రోజులు సెలవులు ఇచ్చి బాలికలను ఇళ్లకు పంపించారు. మళ్లీ మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి కేజీబీవీ భవనం చుట్టూ వరదనీరు చేరింది. దీంతో బుధవారం టీచర్లు, సిబ్బంది, బాలికలు బయటకు, లోపలికి వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఇటీవల జిల్లా, మండల అధికారులు పరిశీలించి వెళ్లారు. ఇప్పటికైనా నీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

నేడు పెన్షన్ ఆక్రోష్ మార్చ్

సూర్యాపేటటౌన్ : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన యూనిఫైడ్ పెన్షన్ స్కీంను వ్యతిరేకిస్తూ గురువారం జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో పెన్షన్ ఆక్రోష్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు లక్కపాక ప్రవీణ్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాత పెన్షన్ తప్ప ఏ ప్రత్యామ్నాయ పెన్షన్‌ను ఉద్యోగులు కోరుకోవట్లేదన్నారు. అన్ని జిల్లా కేంద్రాల్లో పెన్షన్ ఆక్రోష్ మార్చ్‌ను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైంది



బదిలీపై వెళ్తున్న ప్రిన్సిపల్ ప్రమీలను సన్మానిస్తున్న ఎంఈఓ రవి, ఉపాధ్యాయులు

పెన్‌పహాడ్ : ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైందని ఎంఈఓ నకిరేకంటి రవి, మండల నోడల్ ఆఫీసర్ వస్త్రాంనాయక్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని అనాజిపురం ఆదర్శ పాఠశాలలో పనిచేస్తూ బదిలీపై వెళ్తున్న ప్రిన్సిపల్ ప్రమీలను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ కోడి లింగయ్య, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ అన్నమేరి, కేజీబీవీ ఎస్ఓ ఆసీయాజబీన్, కేర్ టేకర్ ఉమలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

నాగారం : మండలంలోని పసునూర్ మోడల్ స్కూల్‌లో ఇంగ్లిష్ సబ్జెక్ట్‌ను బోధించడానికి అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ బి.చంద్రబాబు తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పీజీటీ ఇంగ్లిష్‌కు సంబంధిత సబ్జెక్టులో పీజీతో పాటుగా బీఈడీ పూర్తి చేసి ఉండాలన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్, జిరాక్స్ పత్రాలతో ఈనెల 27న పాఠశాలలో డెమోకు హాజరు కావాలని కోరారు.

శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలి



విద్యార్థులకు బ్యాగులు, ఆట వస్తువులు అందజేసిన కృష్ణకుమార్

నూతనకల్ : విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకొని ఉన్నత చదువులు చదవాలని హెచ్ఎం శ్రీదేవి అన్నారు. బుధవారం మండల పరిధిలోని సోమ్లాతండా ప్రాథమికోన్నత పాఠశాలలోని ప్రముఖ రచయిత, సమాజ సేవకుడు డాక్టర్ పెండెం కృష్ణకుమార్ విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం అవసరమైన చిత్రపటాలు, బ్యాగులు, వివిధ ప్రాంతాలకు చెందిన మ్యాప్, ఆట వస్తువులు విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పేద విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం దాతలు సహకారం అందించడం అభినందనీయమన్నారు. పాఠశాలల్లో క్రీడా సామగ్రిని, దేశ భక్తిని పెంపొందించడానికి దేశ నాయకుల పటాలను అందించారని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మామిడి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసిన గుజ్జ యుగేంధర్‌రావు



హైదరాబాద్‌లో కేసీఆర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేస్తున్న యుగేంధర్‌రావు

తుంగతుర్తి : మండలంలోని తూర్పుగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గుజ్జ యుగేంధర్ రావు తన జన్మదినం సందర్భంగా బుధవారం హైదరాబాద్‌లో మాజీ సీఎం కేసీఆర్‌కు కలిశారు. ఈ సందర్భంగా యుగేంధర్‌రావు కేసీఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి ఆశీర్వాదం తీసుకున్నారు.

యువత రాజకీయాల్లోకి వస్తేనే మార్పు



సమావేశంలో మాట్లాడుతున్న ధర్మార్జున్

అత్మకూర్(ఎస్) : నేటి యువత రాజకీయాల్లోకి వస్తేనే మార్పు జరుగుతుందని, ప్రస్తుత రాజకీయాల్లో కొనసాగుతున్న మద్యం, మని, గుండాగిరి దందాలకు చరమగీతం పాడాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సూర్యాపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ ధర్మార్జున్ పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని నెమ్మికల్‌లో నిర్వహించిన పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గంలో సేంద్రియ వ్యవసాయం లాంటి ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్య రాజకీయాల కోసం గ్రామాల్లో విద్యావంతులైన, తటస్థులైన కొత్తతరాన్ని ప్రోత్సహించి పార్టీని బలోపేతం చేయాలన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు గట్ల రమాశంకర్, యువజన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కిరణ్‌కుమార్, పార్టీ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్, లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ కుంచం చంద్రకాంత్, కో కన్వీనర్ వీరేష్‌నాయక్, విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు బొమ్మగాని వినయ్‌గౌడ్, పార్టీ మండల కోఆర్డినేటర్ జాతోత్ శ్రీనివాస్, రాములుగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, జనార్దన్, సైదులు, జాన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా పండిట్ దీన్‌దయాళ్ జయంతి



దీన్‌దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

చివ్వెంల : సూర్యాపేట పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో భారతీయ జనసంఘ్ సిద్ధాంతకర్త పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతిని బుధవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు, అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేంద్ర, ఎండీ అబీబ్, చల్ల మల నర్సింహ, గజ్జల వెంకట్‌రెడ్డి, సైదులు, శ్రీనివాస్, లక్ష్మణ్‌రావు, లక్ష్మణ్‌రావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుతో అధిక ఆదాయం



ఆయిల్‌పామ్ మొక్కలు నాటుతున్న పతంజలి మేనేజర్ హరీష్, రైతులు

పెన్‌పహాడ్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే రాయితీలను సద్వినియోగం చేసుకొని ఆయిల్ పామ్ తోటలను సాగు చేసి అధిక ఆదాయం పొందాలని పతంజలి ఆయిల్‌పామ్ కంపెనీ జిల్లా మేనేజర్ జె.హరీష్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని అనాజిపురంలో నూతనంగా సాగు చేస్తున్న పోలేపల్లి మౌనిక వ్యవసాయ క్షేత్రంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నీటివసతి ఉన్న రైతులు డ్రిప్ ద్వారా కాకుండా నీటి తడులతో కూడా ఈ పంటను సాగు చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. జిల్లాలోని భూములు ఆయిల్‌పామ్ సాగుకు అనువైనవని, నీటి ఉధృతి ఉన్న రైతులు ఆయిల్‌పామ్ తోటలు సాగు చేసుకోవాలన్నారు. ఈ పంటకు కూలీ ఖర్చులు తక్కువ, కోతుల బెడద లేదన్నారు. కార్యక్రమంలో పతంజలి ఆయిల్‌పామ్ కంపెనీ జూనియర్ మేనేజర్ వి.శశికుమార్, క్షేత్ర సహాయకులు వి.లక్ష్మీనారాయణ, రైతులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి



తిరుమలగిరి : స్వచ్ఛతా హీ సేవలో భాగంగా ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

నాగారం : ప్రతిఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఎంపీడీఓ ధార శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వచ్ఛతా హీ సేవ 2024 పక్షోత్సవాల్లో భాగంగా గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అలాగే పారిశుద్ధ్య కార్మికుల సేవలను గుర్తిస్తూ వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీఓ మారయ్య, డాక్టర్లు హర్షవర్ధన్, శ్రావణ్, నజియా, వైద్యసిబ్బంది సరస్వతి, విమలమ్మ, అరుణకుమారి, రామచంద్రు, వినోద, పంచాయతీ కార్యదర్శులు, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

తిరుమలగిరి : మున్సిపాలిటీ పరిధిలోని కృష్ణవేణి టాలెంట్‌స్కూల్‌లో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా బుధవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మామిడి బుచ్చిబాబు విద్యార్థులతో స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నగేష్, వార్డుఆఫీసర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్, సిబ్బంది పాల్గొన్నారు.

అర్వపల్లి : ప్రజలు పరిశుభ్రత పాటించి ఆరోగ్యంగా ఉండాలని కొమ్మాల పల్లె దవాఖాన హెల్త్ అసిస్టెంట్ అనంతుల సరస్వతి కోరారు. బుధవారం అర్వపల్లి గ్రామంలో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ సిబ్బంది, వైద్యసిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. అనంతరం వైద్యులు గ్రామస్తులకు వైద్యపరీక్షలు నిర్వహించి పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నారాయణమూర్తి, ఆశా కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

యుటీఎఫ్ మహాసభల కరపత్రాల విడుదల



తిరుమలగిరి : కరపత్రాలు విడుదల చేస్తున్న ఉపాధ్యాయులు

నూతనకల్ : సూర్యాపేట పట్టణంలో ఈనెల 29, 30తేదీల్లో నిర్వహించే టీఎస్ యూటీఎఫ్ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎన్.సోమయ్య కోరారు. బుధవారం మండల కేంద్రంలో జిల్లా మహాసభలకు సంబంధించిన కరపత్రాలను ఆయన విడుదల చేసి మాట్లాడారు. ప్రభుత్వ విద్యారంగ సమస్యల పరిరక్షణకు టీఎస్ యూటీఎఫ్ నిరంతరం పోరాడుతుందని, బదిలీలు ప్రమోషన్ల ప్రక్రియ పోరాటాల పుణ్యమేనని ఆయన అన్నారు. పెండింగ్‌లో ఉన్న డీఏను ఇవ్వాలని, పాఠశాలల్లో సర్వీస్ పర్సన్‌ను నియామకాలకు అనుమతులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి రాములునాయక్, సంఘం నూతనకల్, మద్దిరాల మండలాల అధ్యక్షులు రాజన్న, ఆర్.శ్రీను, అభినయ్, లింగయ్య, గంగరాజు, భిక్షం, వెంకన్న, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కరపత్రాల విడుదల

తిరుమలగిరి : సూర్యాపేట పట్టణంలో ఈనెల 29, 30తేదీల్లో జరిగే తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం నాయకులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో మహాసభలకు సంబంధించిన కరపత్రాలను వారు విడుదల చేసి మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి ఎస్.సోమయ్య, దామెర శ్రీనివాస్, వెంకన్న, ఉపేంద్ర, బోసుబాబు, ఎలయ్య, జానయ్య, యాదయ్య, శ్రీనివాసాచారి, కంఠం భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న డీఏలను విడుదల చేయాలి



ఆత్మకూర్(ఎస్) : సభ్యత్వ నమోదులో పాల్గొన్న టీపీటీఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు



సూర్యాపేట : ఉపాధ్యాయులకు సభ్యత్వం అందజేస్తున్న టీపీయూఎస్ నాయకులు

ఆత్మకూర్(ఎస్) : ప్రభుత్వం ఉపాధ్యాయుల రేషనలైజేషన్ జీఓ నంబర్ 25ను వెంటనే ఉపసంహరించుకోవాలని, పెండింగ్‌లో ఉన్న డీఏలను మంజూరు చేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) సంఘం జిల్లా అధ్యక్షుడు పేరం ముత్తయ్య, రాష్ట్ర కౌన్సిలర్ ఎస్‌కె సుభాని, జిల్లా ఉపాధ్యక్షుడు పుప్పాల వీరన్న డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని ఆయా జెడ్పీ, ప్రాథమిక పాఠశాలల్లో సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం ఉపాధ్యాయులకు సభ్యత్వం అందజేసి వారు మాట్లాడారు. కార్యక్రమంలో మండల బాధ్యులు పూసపల్లి వెంకన్న, నల్ల చంద్రారెడ్డి, తూము శ్రీనివాస్, గడగోజు మధుకుమార్, కొత్తపల్లి మల్లారెడ్డి, రఘు, పోలిశెట్టి శ్రీనివాస్, వెంకన్న, గోపాల్, నరసరాజు, కిషన్‌సింగ్, ఝాన్సీ, కవిత, రాజ్యలక్ష్మి, శ్రీదేవి, రజిత, మంగమ్మ, నాగమణి పాల్గొన్నారు.

సర్దుబాటు ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలి

సూర్యాపేట : ఉపాధ్యాయుల సర్దుబాటు కోసం జారీచేసిన మార్గదర్శకాలు వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యామా రమేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం టీపీయూఎస్ సూర్యాపేట మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కనకటి ఉపేందర్, జేజల శ్రీదేవి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిర్వహించిన సభ్యత్వ నమోదులో వారు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. 2015నాటి రేషనలైజేషన్ నిబంధనలు అమలు చేయాలనుకోవడం సరికాదని, ప్రతి పాఠశాలకు ఒక హెచ్ఎం పోస్ట్‌ను మంజూరు చేయాలని, ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించినప్పుడే నాణ్యమైన విద్య అందుతుందన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కాసర్ల వెంకటరెడ్డి, మంచాల రవికుమార్, రవి, రామాచారి, విజయనిర్మల, మంజుల, రాధిక, నాగరాణి, షాహిన్ , రూపకళాబాయ్, స్వప్న, మమత, పావని, శ్రీనివాస్‌రెడ్డి, రవికుమార్, వెంకటేశ్వర్లు, ఉదయశ్రీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బస్ డిపో ఏర్పాటు చేయాలని రాస్తారోకో



రాస్తారోకో చేస్తున్న నాయకులు

తిరుమలగిరి : పట్టణంలో ఆర్టీసీ బస్‌డిపో ఏర్పాటు చేయాలని బస్ డిపో సాధన కమిటీ కన్వీనర్ కడెం లింగయ్య కోరారు. బుధవారం స్థానికంగా సూర్యాపేట-జనగామ ప్రధాన రహదారిపై బస్‌డిపో సాధన కమిటీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తిరుమలగిరిలో బస్‌డిపో ఏర్పాటు చేస్తే తుంగతుర్తి నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని, ప్రజా ప్రయోజనాలకు అనుకూలంగా ఉంటుందన్నారు. గతంలో డిపో ఏర్పాటు కోసం అనేక పోరాటాలు చేశామన్నారు. కార్యక్రమంలో ఎస్‌కె.పాషా, కొత్తగట్టు మలయ్య, సోమయ్య, లక్ష్మయ్య, ప్రవీణ్, జినుకల రమేష్, లింగయ్య, మాజీ సర్పంచ్‌లు హరిశ్చంద్ర నాయక్, కందుకూరి సోమయ్య, బత్తుల శ్రీధర్, యాకూబ్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

సభను జయప్రదం చేయాలి



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

భానుపురి (సూర్యాపేట) : హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో ఈనెల 30న జరిగే పీడీఎస్‌యూ స్వర్ణోత్సవ సభను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్‌కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలో సభకు సంబంధించిన పోస్టర్లను సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పిడమర్తి లింగయ్య, ఎరగని లక్ష్మయ్య, విజయ్, రాజు, వెంకటేష్, మహేష్, లోకేష్ పాల్గొన్నారు.

అండర్‌పాస్ ఏర్పాటు చేయొద్దని వినతి

తిరుమలగిరి : తిరుమలగిరి పట్టణం నుంచి ఏర్పాటు చేస్తున్న వలిగొండ- తొర్రూర్ నేషనల్ హైవేలో స్థానికంగా అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మించొద్దని బుధవారం నేషనల్ హైవే ఈఈ రాకేష్ కన్నాకు ఇంటి యజమానులు, వ్యాపారులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మించడంతో కుటుంబాలు వీధిన పడతాయని వాపోయారు. నేషనల్ హైవే అధికారులు మాట్లాడుతూ.. ప్రజల అభిప్రాయం తెలుసుకొని ఉన్నతాధికారులకు తెలియజేస్తామని, ఈ సమస్యపై హైదరాబాద్‌లోని ఎర్రమంజిల్ కార్యాలయానికి వచ్చి వినతిపత్రాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్, జనార్దన్, మూల రవీందర్‌రెడ్డి, ప్రవీణ్, లింగయ్య, పి.కిరణ్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలలో పౌష్టికాహారం అందించాలి



తిరుమలగిరి : మాట్లాడుతున్న మంగమ్మ



అర్వపల్లి : వైద్యపరీక్షలు చేస్తున్న డాక్టర్ మణిదీప్

తిరుమలగిరి : అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ కందుకూరి మంగమ్మ కోరారు. బుధవారం పట్టణంలోని అంబేద్కర్‌నగర్ కమ్యూనిటీ హాల్‌లో పిల్లలకు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మెడికల్ అధికారుల పర్యవేక్షణలో పిల్లల ఎత్తు, బరువును కొలిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. బాలామృతం ఉపయోగించడంతో ఎంతో మేలు జరుగుతుందని, చిన్నారులకు బాలామృతం అందించాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యాధికారిణి వందన, స్వరూపారాణి, జ్యోతి, ప్రభుల్లా రాణి, ఫరీదా, అరుణ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

అర్వపల్లి : పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని తుంగతుర్తి ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిణి శ్రీజ అన్నారు. బుధవారం మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం చిన్నారులకు మండల వైద్యాధికారి మణిదీప్ వైద్యపరీక్షలు చేశారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అనిత, హెల్త్ సూపర్‌వైజర్ లలిత, హెల్త్ అసిస్టెంట్ దుర్గమ్మ, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్త, ఆయాలు, తల్లులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మద్దిరాల : నూతనకల్లు మండల పరిధిలోని దిర్శనపల్లి సబ్‌స్టేషన్ నుంచి మండల పరిధిలోని ముకుందాపురం సబ్‌స్టేషన్ వరకు 33కేవీ ఇంటర్ లింక్ వేసే పనుల్లో భాగంగా గురువాంర ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు రెడ్డిగూడెం, ముకుందాపురం సబ్‌స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ ఏఈ సురేందర్ నాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఎల్‌ఓసీ అందజేత

అర్వపల్లి : మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామానికి చెందిన గద్దగూటి సాయన్న ఆస్పత్రిలో చికిత్స పొందుతుండడంతో వైద్యఖర్చుల నిమిత్తం ప్రభుత్వం నుంచి మంజూరు చేయించిన రూ.2.50లక్షల ఎల్‌ఓసీని బుధవారం కుటుంబీకులకు ఎమ్మెల్యే మందుల సామేల్ అందజేశారు.

వరద బాధితులకు విరాళాల సేకరణ

అర్వపల్లి : అర్వపల్లిలో ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా వరద బాధితుల కోసం బుధవారం విరాళాలు సేకరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు పేరాల యాదగిరి, కోశాధికారి పాముల కృష్ణ, ఆకారపు ఉపేందర్, వెంకట్ పాల్గొన్నారు.

ప్రభుత్వ నిర్ణయంపై హర్షం

నూతనకల్ : ప్రతి మండలానికి మండల విద్యాధికారిని నియమించిన ప్రభుత్వ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రేపాక లింగయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన వెంట నాయకులు అబ్రహం, దేవేందర్, రవికుమార్ ఉన్నారు.

ప్రశస్త్ యాప్‌పై ఉపాధ్యాయులకు శిక్షణ

తుంగతుర్తి : ప్రభుత్వ పాఠశాలల్లోని దివ్యాంగ పిల్లలను గుర్తించి ప్రశస్త్ యాప్‌లో నమోదు చేయాలని స్థానిక ఎంఈఓ బోయిని లింగయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో ఉపాధ్యాయులకు ప్రశస్త్ యాప్‌పై నిర్వహించిన శిక్షణలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఐఆర్పీలు మధుకర్, ఉపేందర్ ఉన్నారు.

భోజనం ప్లేట్ల పంపిణీ

ఆత్మకూర్(ఎస్) : మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాల విద్యార్థులకు మండలంలోని నసీంపేట గ్రామానికి చెందిన ములకలపల్లి నాగరాజు జ్ఞాపకార్థంగా అతడి తల్లిదండ్రులు బుధవారం భోజన ప్లేట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంవీ ఫౌండేషన్ మండలం ఇన్‌చార్జ్ వత్సవాయి లలిత, ఆర్గనైజర్ నాయిని సైదులు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శిపై ఫిర్యాదు

తుంగతుర్తి : తుంగతుర్తి గ్రామపంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం మండల కేంద్రానికి చెందిన గుజ్జ వేణు బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఫిర్యాదు చేశాడు. అనంతరం ఆయన మాట్లాడారు. తన తండ్రి పేరుమీద ఉన్న ఇంటిని 2021లో నాకు తెలియకుండా కార్యదర్శి భీమారెడ్డితో కుమ్మక్కై తన అన్న బదిలీ చేసుకున్నాడని, మరణ ధ్రువీకరణ పత్రం, వారసత్వ ధ్రువీకరణ పత్రం లేకుండా తమ ఇంటిని కార్యదర్శి రికార్డుల్లో తారుమారు చేసి ఎలా మార్చుతాడని ప్రశ్నించాడు. కార్యదర్శిపై చర్య తీసుకుని తనకు న్యాయం చేయాలని బాధితుడు కోరారు.

విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి

నూతనకల్ : ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం లయన్స్ క్లబ్ కృషి చేస్తుందని ఆ క్లబ్ అధ్యక్షుడు ఏలేటి నారాయణరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థులకు చురుకంటి బక్కమ్మ జ్ఞాపకార్థం ఆమె కుమారుడు విజయ్‌రెడ్డి-సువిత్రల ఆర్థిక సహకారంతో విద్యార్థులకు నోట్‌పుస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బందు కృష్ణయ్య, నాగం సుధీర్ రెడ్డి, షేక్ నాగుల్‌మీరా, సాబాది వెంకట్‌రెడ్డి, యాకూబ్ అలీ, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

తుంగతుర్తి :ఈనెల 27న నిర్వహించే ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మండల స్థాయి వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ రాజమోహన్‌రావు మాట్లాడుతూ.. విద్యార్థులు పర్యాటక రంగంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు నాగేశ్వర్‌రావు, పి.పుల్లయ్య, గణేష్, మధుకర్, నాగయ్య, రాంబాబు, ప్రదీప్, అనిత, దయాకర్, సంతోష్, సోనిప్రియ, రమాదేవి, సలీం, సిబ్బంది సంతోషి , భిక్షం, లైక్, భూమన్న విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సూర్యక్షేత్రాన్ని సందర్శించిన రామకృష్ణాచార్యులు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలంలోని తిమ్మాపురంలో గల సూర్యక్షేత్రాన్ని బుధవారం ప్రముఖ ప్రవచనకర్త వేదాంత రామకృష్ణాచార్యులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రామకృష్ణాచార్యులకు సూర్యక్షేత్ర విశిష్టతను క్షేత్ర వ్యవస్థాపకుడు, సౌర ఆరాధకులు జనార్దన్‌స్వామి వివరించారు. అనంతరం రామకృష్ణాచార్యులను సన్మానించారు. కార్యక్రమంలో గణపురం నరేష్, అర్చకులు వికాస్‌పాండే, అంకిత్‌పాండే, శ్రీరాంపాండే, భక్తులు తదితరులు పాల్గొన్నారు.